విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 11 ఆగష్టు 2025

# పీఏబీఆర్ డ్యాం 2009 రిక్విజేషన్ ల్యాప్స్ అయిన ఫైలే..ప్రామాణికమా

- రీ సర్వేలో అధికారులకు దశాబ్దల సాగు రైతులు కనిపించరా
- బ్యాంకులో క్రాఫ్ రుణాలను కూడా పొందిన సాగు రైతులు
- నిజమైన సాగు రైతులును కాదని సమీప బంధువులు పేర్లు
- అప్పటి జిల్లా సర్వే అధికారుల చేతివాటం
- దశాబ్దాల సాగు రైతులకు తీరని అన్యాయం



కూడేరు, ఆగష్టు 10 (అనంత ప్రభ)
కూడేరు మండలం పీఏబీఆర్ డ్యాం పరిధిలోని జయపురం, ఏం ఏం హల్లి రెవెన్యూ గ్రామాలకు పీఏబీఆర్ ముంపుకి గురైన భూముల రైతులకు ప్రభుత్వం 1992లో భూముల రైతులకు నష్టపరిహాన్ని చెల్లించడం జరిగింది. పీఏబీఆర్ డ్యాం రెండవ ఎస్టిమేషన్ కి 433 కౌంటర్ కి దాదాపు 30 సంవత్సరాల అవుతున్న ఇంతవరకు రైతులకు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించలేదు. అయితే 1992లో అప్పట్లో డ్యాం ముంపుకు గురి అయిన పట్టా భూములకు, డి ఫామ్ పట్టాలకు నష్టపరిహారాన్ని చెల్లించారు. అయితే పట్టాదారులకే కాకుండా డ్యాం ముంపు ప్రాంతంలోనే దశాబ్దాలుగా సాగు చేస్తున్నటువంటి రైతుల కు అడంగల్ బేస్ మీద నష్టపరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అదే అదునుగా జయపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని అప్పటి గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేస్తున్నటువంటి అగ్రవర్ణానికి చెందిన వీఆర్వో కు చుట్టుపక్కల గ్రామాల్లో సమీప బంధుత్వం ఉండటంతో అప్పట్లో ఆన్లైన్ అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామరెవెన్యూ రికార్డులు సాగురైతుల పాలిట శాపంగా మారడంతో ఎవరికి బహిర్గీతం చేయకూడదని ప్రభుత్వ నిబంధనలతో అదే అదునుగా భావించి
తన బంధువులకు తొత్తుగా పనిచేస్తూ అంతా మా ఇష్టం అన్నట్టు చేతివాటన్ని ప్రదర్శిస్తూ 2006-2007 మధ్యకాలంలో గ్రామ రెవెన్యూ అధికారిగా ఇన్చార్జిగా ఉంటూ జయపురం గ్రామ రెవెన్యూ రికార్డులు ఆయన వద్ద ఉండటంతో రామసాగరం గ్రామానికి చెందిన తన సమీప బంధువును అడ్డం పెట్టుకుని 2006-2008 మధ్యకాలంలో జయపురం, గ్రామానికి పీఏబీఆర్ డ్యాం ప్రాంతంలోనే భూములు రిక్విజేషన్ తెప్పించి డ్యాం కు భూముల సేకరణ అంటూ, సర్వే పేరుతో ముంపు ప్రాంతాన్ని ప్రభుత్వానికి ఇది నివేదించాలంటు కాంగ్రెస్ హయాంలో డ్యాం ఇరిగేషన్ ఇంజనీర్ల, డ్యాం జిల్లా సర్వే అధికారులు అప్పటి గ్రామ రెవెన్యూ అధికారులు ఏకమై డ్యాం నీటిలో మునగని భూములు కూడా రిక్విజేషన్ తెప్పించి రైతులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ రామసాగరం, ఆంజనేయ స్వామి గుడికి సమీపాన ఉ న్నటువంటి బూదిగుమ్మ గుట్టను అనధికారికంగా ముంచి...మీ మిట్ట ప్రాంతం కూడా మునుగుడుకు పోయిందంటూ ఆ రైతులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించిన రైతులంతా ఏకమై తెదేపా ఒక నియోజకవర్గ నాయకులకు, ప్రజా ప్ర తినిధులకు ఫిర్యాదు చేయడంతో అక్రమంగా మిట్ట ప్రాంతాలను మునుగుడు క్రిందకి తీసుకువచ్చిన భూములపై నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ప్రెస్ మీట్ నిర్వహించగా అప్పటికి అందుబాటులో ఉన్నటువంటి పలు దినపత్రికలల్లో డ్యాం నీటిలో మునుగని బూదిగుమ్మ గుట్ట పై అధికారుల అవినీతి అక్రమాలను నిర్వాకాన్ని పేపర్లలో ప్రచురితం చేయడం జరిగింది. దాంతో డ్యాంకు భూమి సేకరణ సరిగా లేదంటూ ఖచ్చితమైన మునుగుడు ప్రాంతం కాదని అప్పటి డ్యామ్ ఇంజనీర్లు భూములకు దొంగ రిక్యూజేషన్ ఇచ్చి అక్రమంగా భూములను ముంచి రైతులు ద్వారా డబ్బులు వసూలు చేసి రైతుల అన్యాయం చేయడమే కాకుండా ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ అప్పటి కలెక్టర్ కు ఫిర్యాదులు అందడంతో 2008-9 రిక్విజేషన్ తప్పులు తడకగా ఉండడంతో నిర్ధారణ కోసం ప్రభుత్వం మండల రెవెన్యూ అధికారులను, జిల్లా సర్వే అధికారులను నియమించి సర్వే చేపట్టారు. అయితే 2007-2008-2009లో చేసినట్టు సర్వేలో జయపురం, ఎంఎం హల్లి గ్రామాలకు చెందిన అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి చేతి వాటాన్ని ప్రదర్శిస్తూ 2009 రిక్విజేషన్ ప్రకారం నిజమైన సాగు రైతులకు కాదని అడంగల్ రికార్డల నందు రహస్యంగా తమ సమీప బంధువులకు అక్రమ సొమ్మును దోచు పెట్టేందుకు 2009 రిక్విజేషన్లో జయపురం డ్యాం ముంపు ప్రాంతంలో అప్పటి డ్యాం ఇరిగేషన్ ఇంజనీర్లు,రెవెన్యూ అధికారులు జిల్లా సర్వే అధికారులు ఏకమై అక్రమాలకు పాల్పడుతూ అగ్రవర్ణానికి చెందిన అప్పటి గ్రామ రెవెన్యూ అధికారి తమ సమీప బంధువులైన రామ సాగరం, నారాయణపురం లోని నివాసముంటున్న అగ్రవర్ణాల రైతుల పేర్లను అక్రమంగా
డ్యాం రిక్విజేషన్ ఫైల్ లో తమ సమీప బంధువు పేర్లు ను నమోదు చేసి నష్టపరహాన్ని అందుకోవడం కోసం వల్ల జయపురం ప్రాంతంలో నిజమైన సాగు రైతులను అన్యాయం చేసినట్లు ప్రభుత్వం ప్రభుత్వ దృష్టికి వెళ్లడంతో 2009 రిక్విజేషన్ ఫైళ్లను క్యాన్సల్ చేసింది. అయితే లాప్స్ అయిన రిక్విజేషన్ ఫైళ్లను ఇప్పటి రీ సర్వే అధికారులు ప్రామాణికంగా తీసుకొని భూరి సర్వే పేరిట డ్యాం ముంపు ప్రాంతంలోని రైతులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని క్యాన్సిల్ అయిన రిక్విజేషన్ ఫైల్ లో సాగులో లేనటువంటి దొంగ రైతులకు వత్తాసు పలుకుతూ రిక్విజేషన్ ఫైల్ నందు నాలుగో కాలంలో కొన్ని ఫేక్ రైతుల పేర్లు ఉన్నటువంటి వారి రికార్డులను చూపివ్వమనకుండా నిజమైన సాగు రైతుల రికార్డును పదేపదే చూపివ్వాలని చెప్పడంలో రెవెన్యూ అధికారుల యొక్క ఆంతర్యం ఏమిటని జయపురంలోని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇటీవల డ్యాం ముంపుకు గురి అయిన సాగు రైతుల భూములకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లిస్తుందంటూ ఉత్తుత్త సర్వే లతో నష్టపరిహారాన్ని అందుకోవడం కోసం పలుమార్లు రిక్విజేషన్ ఫైళ్ళకు లక్షల రూపాయలు పోగొట్టుకున్న అప్పుడు పాలై నిరాశ్రయులుగా మిగిలామని రైతులు వాపోయారు. 2009 రిక్విజేషన్లో జరిగిన వాస్తవాలను అప్పుడు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెల్లడిస్తూ....ఈ రిక్విజేషన్ నందు రైతులకు ఎలాంటి నష్టిపరిహారాన్ని చెల్లించలేదని 2009లో రిక్విషన్లో భూములను డ్యాంకు సేకరించబడలేదని స్పష్టంగా
లిఖితపూర్వకంగా కనపరిచినా.. రీ సర్వే అధికారులు మాత్రం అప్పటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను పక్కకు పెట్టి నిజమైన సాగుదారుల రైతుల భూములపై ఎందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారో రైతులకు అర్థం కావడం లేదని నిజమైన సాగుదారులు ఇప్పటికే ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలను పొందామని రీ సర్వే పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల అన్యాయం చేయొద్దు అంటూ పలువురు రైతులు వాపోయారు

## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమైక్యమవుదాం..!!

పుట్టపర్తి, ఆగష్టు 10 (అనంత ప్రభ)
శ్రీ సత్యసాయి జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హక్కుల సాధన కోసం మనమందం ఏకం కావాల్సిన అవసరం ఉందని నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గోరంట్ల బీరె ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.ఏపీయూడబ్ల్యూజే అనుబంధంతో ఏర్పాటు చేసిన రాష్ట్ర చిన్న మరియు మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ (ఎస్.ఎస్.ఏ.ఎం.ఎన్.ఏ) ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా బీరే ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పుట్టపర్తి పట్టణంలోని ఒయాసిస్ హోటల్ నందు చిన్న పత్రికల ఎడిటర్స్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జివి.నారాయణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పెద్ద మీడియా,చిన్న మీడియా అను తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఈ చిన్న పత్రికల యూనియన్ ద్వారా అందరూ ఐకమత్యంతో ఉంటే జిల్లాలో ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకుల వద్ద గాని జర్నలిస్టులకు దక్కాల్సిన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. అక్రిడేషన్,విద్య,వైద్యం తదితర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పాత్రికేయునికి లబ్ధి చేకూరేలా ఈ యూనియన్ పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా చిన్న పత్రికల ఎడిటర్స్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.




జిల్లా నూతన కమిటీ ఇదే...
శ్రీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులుగా కొట్లపల్లి బాబా (హిందూపురం),గౌరవ సలహాదారుడు గోవిందప్ప (మడకశిర), జిల్లా అధ్యక్షుడు బీరే ఈశ్వర్ (గోరంట్ల), ప్రధాన కార్యదర్శి యూఎస్.రాజు (పుట్టపర్తి), జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రతాప్ రెడ్డి (ధర్మవరం), వెంకటేష్ (కదిరి), సాధిక్ (కదిరి), యల్లం రాజు, ట్రెజరర్ నారాయణ (హిందూపురం), సహాయ కార్యదర్శులుగా వి.గంగాధర్ (కదిరి), గురుప్రసాద్ (ధర్మవరం), మరియు కార్యవర్గ సభ్యులు అశోక్,ఇమ్రాన్,శ్రీనివాసులు,మహేష్,రామచంద్ర లను ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే నాయకులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పూల హారాలతో, దుశ్యాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్రికా సంపాదకులు (ఎడిటర్స్ ) పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భూస్వామ్య, సామ్రాజ్యవాద విష సంస్కృతి, రాయలసీమ కరువు, వెనుకబాటుతనం పై సమరభేరి మ్రోగిద్దాం!

అనంతపురం, ఆగష్టు 10 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ప్రెస్ క్లబ్ నందు ప్రజా కళా మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అత్యంత వెనుకబాటుతనానికి గురై, కరువు కాటకాలతో, వలసలకు నెలవై, కన్న బిడ్డలను సాదుకోలేక అమ్ముకుంటున్న దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. దళితులపై దాడులు, మైనర్ బాలికలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలతో అల్లాడుతున్నది. మూలుగుతున్న నక్క పై తాటికాయ పడ్డట్టు వడ్డీ వ్యాపారస్తుల దౌర్జన్యాలు రైతాంగం, బడుగు బలహీనుల మీద పెచ్చురిల్లుతున్నాయి. ప్రభుత్వాలు, పాలకులు మారిన ప్రజల బ్రతుకులు రోజురోజుకు కష్టాలలో కూరుకు పోతున్నాయి. ఈ కష్టాల గురించి కన్నీళ్ల గురించి ప్రజలను ఆలోచించనీయకుండా భూస్వామ్య సామ్రాజ్యవాద హిందు మతోన్మాద ఫాసిస్టు సంస్కృతి మెదడులను మొద్దు భారిస్తున్నాయి. ఈ మెదడులను తట్టి లేపాలని, ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలకు సిద్ధం చేయాలని ప్రజా కళా మండలి ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కమిటీని ఈరోజు జరిగిన జనరల్ బాడీ



సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సమావేశానికి ప్రజా కళామండలి రాష్ట్ర నాయకులు కోటి గారు హాజరై నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కమిటీ
చంద్రప్ప. ప్రధాన కార్యదర్శి విజయ్. అధ్యక్షులు మల్లన్న. ఉపాధ్యక్షులు రాజేష్. సహాయ కార్యదర్శి %ఖ% లక్ష్మి. కోశాధికారి
కార్యవర్గ సభ్యులుగా
1. స్వర్ణమ్మ 2. శివన్న 3. చెన్నకేశవ 4. మహేష్ 5. నాగిరెడ్డి

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, ఆగష్టు 10 (అనంత ప్రభ)
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు.
జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ అధికారులు తో
టెలికాన్ఫరెన్సు నిర్వహించి .. ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియచేయాలని అధికారులకు పలు సూచనలు జారీచేశారు.
ఈ టెలికాన్ఫరెన్సులో జేసి అభిషేక్ కుమార్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉ ంటే వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు.
లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా



ద్వారా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాలని ఆర్డీవోలు, తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు.
మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రవ-త్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు.

## చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

అనంతపురం, ఆగష్టు 10 (అనంత ప్రభ)
జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిల్లో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడునడవడిక కలిగిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి స-త్ప్రవర్తనతో మెలగాలని... ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు



విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లపుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉ ంచుతోందని... నేర ప్రవృత్తి విడనాడాలి అని సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక, కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

AP 4PG 11 08 2025 MONDAY qxp_Layout 1 10-08-2025 09:53 PM Page 2



## 12 తారీకు న సిపిఐ జిల్లా భారీ బహిరంగ సభ



శింగనమల, ఆగష్టు 10 (అనంత ప్రభ)
రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో నార్పల్లో రజకుల సమావేశం లో ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ అనంతపురం నగరంలో సిపిఐ జిల్లా మహా ప్రదర్శనలో భారీ బహిరంగ సభ 12 తారీకు మంగళవారం జరుగుతుంది రజక సోదరీ సోదరులు ఈ మహా-సభలకు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణప్ప గౌరవ అధ్యక్షులు పెద్ద బయన్న రజక సంఘం అధ్యక్షులు పాపన్న చిన్న బయన్న నారాయణస్వామి రాజు కాటమయ్య రాఘవ పోతలయ్య లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## కె.కె.అగ్రహారం గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ



శింగనమల, ఆగష్టు 10 (అనంత ప్రభ)
బుక్కరాయసముద్రం మండలం, కేంద్రంలో.కె.కె.అగ్రహారం గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు కలిసి సింగనమల, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని వాల్మీకి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోధనలు మానవాళికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

## అనంతపురంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు



అనంతపురం, ఆగష్టు 10 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ కార్యాలయానికి భారీ స్థాయిలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు
నియోజకవర్గంలోని 50 వార్డులు, 4పంచాయతీల్లో సేవా కార్యక్రమాలు
దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో సేవా కార్యక్రమాలు.
దగ్గుపాటి అశ్రిత ఆధ్వర్యంలో అన్నదానం, పాలు, బ్రెడ్లు పంపిణీ
అనాథ శరణాలయంలో వస్త్రాలు పంపిణీ, స్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ
నారాయణపురం పంచాయతీలో మహిళలకు వస్త్రాలు పంపిణీ
అర్బన్ టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో భారీ కేట్ కట్ చేసిన దగ్గుపాటి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు
అర్బన్ కార్యాలయంలో వద్ద భారీగా జన సందోహం

## కమ్మూరు ఫారెస్ట్ పరిధిలో కలకలం రేపుతున్న చిరుతపులి సంచారం



కూడేరు, ఆగష్టు 10 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కలగళ్ల, అంతర గంగా, నాగిరెడ్డిపల్లి, ఇప్పేరు, అరవకూరు, కమ్మూరు గ్రామాల సమీప ఫారెస్ట్ అడవులలో గ్రామాల సమీపంలోని కొండలు దట్టమైన చోట చిరుతపులుల సంచారం కలకలం సృష్టిస్తున్నాయని, ఆయా గ్రామాల ప్రజలు భయందోనాలకు గుర అవుతున్నారు. కమ్మూరు గ్రామంలో నుండి గాలిమరలకు వెళ్లే దారిలో ఉన్న కొండ వైపు కుక్కల్ని ఎత్తుకెళ్లి చంపి తినిన విషయంతెలియవచ్చింది. చిరుతల సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు పొలాలు తోటలోకివెళ్లాలంటేనే తీవ్ర భయాందోళనలకు ఆయా గ్రామాల పొలాల రైతులు భయాందోళనలకుగురవుతున్నారు. అటవీ అధికారులు స్పందించి చిరుతల బారి నుండి కాపాడాలని, ఫారెస్ట్ అధికారులు వాళ్ళ ఆదాయాల కోసమే ప్రయత్నాలు చేస-్తున్నారని, ఇలాంటి విషయాలను స్పందించి గ్రామాలలో ప్రజలకు మనోధైర్యం నింపాల్సిన బాధ్యత స్థానిక ఫారెస్ట్ అధికారులపైనే ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు జిల్లా ఫారెస్ట్ అధికారులను మండల ఫారెస్ట్ అధికారులను కోరుకుంటున్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పదవికి దరఖాస్తు చేసుకోండి



ఆత్మకూరు, ఆగష్టు 10 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానములో ఆలయ ధర్మకర్త పదవి కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఒక ప్రకటనలో తెలిపారు . ఆసక్తి కలవారు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం , రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు , అనంతపురం దేవదాయ శాఖ కార్యాలయంలో 20 రోజుల లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

## శ్రావణమాసం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, ఆగష్టు 10 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం, శ్రీ మంజునాథ స్వామి వారికి వేదోక్తంగా అన్నాభిషేకం , నిర్వహించడమైనది, స్వామి వారికి బంగారు కవచం అలంకరణ,ఆకుపూజ , అర్చన,మహానైవేద్యం ,మహామంగళహారతి, పల్లకి సేవ మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము నిర్వహించడమైనది. భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున కదలిరండి వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్



ఆత్మకూరు, ఆగష్టు 10 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు 11-8-2025 సోమవారం రోజున ఉదయం 9:50 నిమిషాలకు మండల కేంద్రంలోని కనకదాస కల్యాణ మండపం నందు "బాబు షూరిటీ-మోసం గ్యారంటీ" పై విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్ తెలియజేశారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి వైసిపి నాయకులు, వైసీపీ పార్టీ శ్రేణులు, అభిమానులు వైసీపీ అనుబంధ సంఘం నాయకులు, వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.







# అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం

ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్ధరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

తగినంత నిద్రలేకపోవడం

ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం

బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.

